ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శుక్రవారం | 17 జనవరి 2025 | ■ 11 పేజీలు


11

## ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి

■ సంప్రదాయాలను మరువొద్దు ■ జంగుబాయ్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన వెడ్మ బొజ్జు పటేల్


10

# మామిడి రైతు దిగాలు

- జనవారి దాడిపోతున్నా చెట్లకు నామమాత్రపు పూత
- ప్రతీ సీజన్‌లో మామిడి రైతులకు తప్పని తిప్పలు
- ఈ యేడాది ప్రతికూల వాతావరణం
- చిగురాకులు.. మామిడి పూతకు ముప్పు
- ఒక ఏడు పూస్తే.. రెండేళ్లు కాతకు రావు
- వరుస నష్టాలు.. మామిడిని తొలగిస్తున్న రైతులు
- ఆందోళనలో మామిడి రైతులు
- వాతావరణంలో మార్పులే కారణమంటున్న అధికారులు
- తగ్గనున్న దిగుబడిపై అన్నదాతల దిగులు

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

వేసవి నాటికి విరగపూసే మామిడికి ఈసారి ప్రతికూల వాతావరణం నెలకొన్నది. వేసవికి ముందు శీతాకాల సమయంలో చల్లటి వాతావరణముంటే పూతకు బదులు కొత్తగా ఆకులు వస్తాయి. ఇలా ఆకులోస్తే... ఇక ఆచెట్టు పూత పూయదు. ఒక ఏడాది మామిడి తోట పూస్తే.. రెండేళ్లు పూతకు రాకుండా ఉంటుంది. పండ్ల తోటలలో రుచికరమైన పండ్లు పేరుగాంచిన మామిడి తోటలను అధికంగా కౌలు రైతులు సాగు చేస్తారు. ఈ సారి మామిడి తోటలు సరిగ్గా పూత పూసి కాత కాసే పరిస్థితులు లేవు. దీంతో కౌలు రైతులు బాగా నష్టపోయే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలో సాగు చేసే కొల్లాపూర్ మామిడికి మంచి పేరుంది. మామిడికి మంచి మార్కెట్ కల్పిస్తే... నష్టాల నుంచి రైతులను నష్టల నుంచి కాపాడవచ్చని రైతు సంఘాలు నాయకులు అంటున్నారు. బీమాతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని కౌలు రైతులు కోరుతున్నారు.


11

### భైంసాకు సురక్షితంగా చేరిన

## యాత్రికుల బృందం

### ఆ దేవుడే కాపాడిండు...!

- ప్రమాద ఘటన కళ్లముందే తిరుగుతోంది..
- భావోద్వేగానికి గురైన బృందావన్ యాత్రికులు
- వారిని చూసి కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు
- కంట తడిపెట్టింన ఎల్లుబాయి రోదనలు..
- ఆత్మీయంగా పలకరించి.. ఓదార్చిన ఎమ్మెల్యే
- భోజన ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్
- బాధితులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తానని హామీ..

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లో భైంసాకు చెందిన యాత్రికుల బస్సు అగ్నికి ఆహుతి కాగా, సిరం దురుపతి అనే వృద్ధుడు సజీవ దహనం అయ్యారు. సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన యాత్రికులను భైంసాకు రప్పించడానికి ఎమ్మెల్యే రామారావు పటేల్ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి ఏర్పాటు చేయించారు. రెండు వాహనాల్లో వారు గురువారం సురక్షితంగా భైంసాలోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని, యాత్రికులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒకరిని కోల్పోయామని, తమకు ప్రమాదం తప్పిందని, బోరున విలపించారు. సిరం దురుపతి భార్య ఎల్లవ్వ తన భర్తను కోల్పోయి కన్నీరు పెట్టడంతో ప్రతీ ఒక్కరిని కంటతడి పెట్టించింది.


వివరాలు 3లో

## సర్వే పకడ్బందీగా చేపట్టాలి

■ ఈనెల 26 నుంచి 4 కొత్త పథకాలు ప్రారంభం ■ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలి
■ పాదర్శంగాకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి ■ ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ప్రభుత్వం ఈ నెల 26 నుంచి 4 కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం రాయ్‌గూడ, కొండాపూర్‌పొన్న, ఆదిలాబాద్ అర్బన్‌లోని అనుకుంటా గ్రామాల్లో పర్యటించారు.

### పదోన్నతితో..

2లో

## మరింత బాధ్యత

- క్రమ శిక్షణ, అంకిత భావం, ప్రజల రక్షణ కోసం విధులు నిర్వర్తించాలి
- పోలీసు శాఖపై నమ్మకాన్ని పెంచాలి ■ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



### మైనర్ వైద్య విద్యార్థినితో

## ఇన్‌స్టాగ్రాంలో పరిచయం

- వివాహం చేసుకుంటానని నమ్మించి బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ హైదరాబాద్‌కు చెందిన యువకుడు..
- ఆదిలాబాద్‌లో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
- నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

వివరాలు 2లో

### వలస పక్షుల అందాలు

## చూసొద్దామా!

- కాగజ్‌నగర్ డివిజన్‌లో నేటి నుంచి 3వ విడత బర్డ్ వాక్
- తరలివస్తున్న వందలాది మంది పక్షి ప్రేమికులు
- రెండు విడతల్లో 350 రకాల పక్షి జాతుల గుర్తింపు
- కవ్వాల్ టైగర్ జోన్‌లో 19న 4వ విడత బర్డ్ వాక్

జిల్లాలోని కాగజ్‌నగర్ డివిజన్‌లో శుక్రవారం నుంచి నిర్వహించనున్న 4వవిడత బర్డ్ వాక్‌కు అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. 19న కవ్వాల్ టైగర్ జోన్‌లో 4విడత బర్డ్ వాక్ అటవీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## ప్రభుత్వ పథకాలను
# పకడ్బందీగా నిర్వహించాలి

**బజార్‌హత్నూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రైషన్ కార్డ్స్, రైతు ఆత్మీయ భరోసా పథకాలను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు భరోసా అమలులో భాగంగా సాగులో ఉన్న వ్యవసాయ భూములను గుర్తించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ శంకర్, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సౌద్ లను రైతు భరోసా, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా మండలంలోని పిప్రి గ్రామ సమీపంలోని మైనింగ్ క్వారీలను పరిశీలించి అనుమతి లేకుండా క్వారీలు, క్రషార్ లు నడపకూడదని నిర్వాహకులకు తెలియజేశారు.



# పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది

**మంచిర్యాల, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ఏఎస్సైలుగా పనిచేస్తూ ఎస్సైలుగా పదోన్నతి పొందిన 13 మంది అధికారులను అభినందించారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని పెంచే విధంగా ఉండాలని సూచించారు.





## సంప్రదాయాలను
# కాపాడుకోవాలి
### ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. గురువారం కెరమెరి మండలం ఇందాపూర్ గ్రామంలో నిర్వహించిన పోతురాజు ధర్మరాజు జాతరలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పోతురాజు ధర్మరాజు ఆలయంలో పూజలు చేశారు. అనంతరం జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. గిరిజన ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవి, వాటిని కొనసాగిస్తూ భావితరాలకు అందించాలన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి ఎమ్మెల్యే చేస్తానన్నారు.

## నానూమహారాజ్
# కూచాడి పూజలు

**సారంగాపూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

సారంగాపూర్ మండలం బంద్రేవ్ తాండ గ్రామంలో నిర్వహిస్తున్న నానుమహారాజ్ జాతరకు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు జాతర మహోత్సవానికి గురువారం హాజరైయ్యారు. శ్రీహరి రావు నానూ మహారాజ్ 32వ జయంతి సందర్భంగా జరిగిన మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ శ్రీహరి రావుకి బాజా భజంత్రీలతో ఘనస్వాగతం పలికారు. పూజ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి రావుని పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు.







# జాతీయ రహదారి నిర్మాణంలో అర్హత గల ప్రతీ ఒక్కరికి పరిహారం

### మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించి కార్యాలయానికి వచ్చిన బాధితులతో మాట్లాడారు. జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. అలాగే నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

**నిర్మల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్, నిర్మల్ జిల్లా శాఖ రూపొందించిన 2025 సంవత్సరం వాల్, టేబుల్ క్యాలెండర్స్‌ను గురువారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా నాయకులు పలు సమస్యలను డిసిసి అధ్యక్షుడి దృష్టికి తీసుకురాగా, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. భూమన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర బాధ్యులు గంగాధర్, చొక్కారావు, వెంకటేశ్వరరావు, జిల్లా బాధ్యులు ఈశ్వర్, జి. దిగంబర్, విశ్వేశ్వరరావు, టి. లఖన్, శ్రీనివాసరావు, వివిధ మండలాల బాధ్యులు ఖలీద్ అహ్మద్, తాళ్ల రవి, ఆర్. అశోక్ కుమార్, నాగేష్, సాగర్ రెడ్డి, పోశెట్టి, టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతి కల్పించినా..
# ఇంకా అదే డ్యూటీ

**ముథోల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

గతంలో కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందేందుకు 32 ఏళ్లకు పైగా ఎదురుచూసిన బాసర జోన్‌లో పనిచేస్తున్న పోలీసులు మళ్లీ అన్యాయానికి గురి అవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. వారితో పాటు ఉద్యోగంలో చేరి ఇతర జోన్‌లలో పనిచేస్తున్న పోలీసులు ప్రస్తుతం ఏఎస్ఐలుగా పదోన్నతి పొంది విధులు నిర్వహిస్తున్నారు. కాగా వారికి సంక్రాంతి కానుకగా ఎస్సైలుగా పదోన్నతి కల్పించాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమే. కానీ వారితో పాటు ఉద్యోగంలో చేరి బాసర జోన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుళ్ళు ఇంకా కనీసం ఏఎస్ఐలు కూడా కాలేకపోయారు.

కనీసం వారి సీనియారిటీ లిస్టు కూడా తయారు కాలదంటే వారు ఏ మేరకు అన్యాయానికి గురవుతున్నారో అధికారులు ఆలోచించాల్సి ఉంది. ఇకనైనా 2024 - 2025 సంవత్సరం హెడ్ కానిస్టేబుల్ - ఏఎస్ఐ సీనియారిటీ లిస్ట్ తయారుచేస్తే వారి సీరియల్ నంబర్ ఎంత ఉందో అవగాహన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం వారి మనోవేదనను గుర్తించి ఏఎస్ఐలుగా పదోన్నతి కల్పించాల్సి ఉంది.

## మైనర్ వైద్య విద్యార్థినితో
# ఇన్‌స్టాగ్రాంలో పరిచయం
## వివాహం చేసుకుంటానని నమ్మించి
# యువకుడి లైంగికదాడి




### ఆదిలాబాద్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఓ మైనర్ అమ్మాయికి ఇన్‌స్టాగ్రామ్‌లో యువకుడు పరిచయం అయ్యాడు. అనంతరం మైనర్‌ను అపహరించి అత్యాచారం చేసిన ఘటన ఆదిలాబాద్ పట్టణంలో జరిగింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పూర్తి వివరాల్లోకి వెళితే, ఆదిలాబాద్‌లోని ఓ మెడికల్ కాలేజ్‌లో విద్యను అభ్యసిస్తున్న బాలిక (17)కు ఇన్‌స్టాగ్రామ్‌లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులకు చెందిన శివ (22) అనే యువకుడు పరిచయం అయ్యాడు. శివ బాలికకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఆమె ఈ నెల9న సికింద్రాబాద్‌కు వెళ్లి శివని కలుసుకుంది. అనంతరం ఆ యువకుడు బాలికను ప్రలోభపెట్టి అత్యాచారం చేశాడు. బాలిక మెడికల్ కాలేజ్?లో కనిపించకపోవడంతో సిబ్బంది విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు 10న పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేయగా బాలిక ఆచూకీ తెలుసుకున్న పోలీసులు ఆమెను ఆదిలాబాద్‌కు రప్పించారు. అనంతరం బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఆ వాంగ్మూలం మేరకు బాధితురాలిని చికిత్స నిమిత్తం ఓ ఆసుప త్రికి తరలించారు. నిందితుడిపై పోలీసులు పోక్సో కేసును నమోదు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి జిల్లా జైలుకు తరలించినట్లు సీఐ కరు ణాకర్ రావు తెలిపారు.



## లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయిలో
# పకడ్బందీగా పరిశీలన చేయాలి
### రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారును పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ఈ నెల 26 నుంచి 4 కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం రాయ్ గూడ, కొండాపూర్ పొన్న,ఆదిలాబాద్ అర్బన్ లోని అనుకుంటా గ్రామాలలో పర్యటించి, సంబంధిత అధికారులు చేస్తున్న రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల సర్వే సూపర్ చెక్‌ల ఫీల్డ్ వెరిఫికేషన్‌ను స్వయంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఈ నెల26న రిపబ్లిక్ డే పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తేనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి, గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని గురువారం ఫీల్డ్ విజిట్‌ను పరిశీలించి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా, లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి,జాబితాను రూపొందించాలని సూచించారు. ఈ నెల 21 నుంచి చేపట్టనున్న గ్రామ సభలలో ఆ జాబితాను ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన తర్వాత అర్హుల జాబితాను కలెక్టర్ కార్యాలయంలో అందించాలని,వాటి ద్వారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, మొదటి విడతగా 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందనీ అన్నారు. భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో సాగుకు యోగ్యం కాని భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూసేకరణ కింద తీసుకున్న సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కోసం తీసుకున్న భూముల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపులు, కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ తుకారాం, డీఎల్‌పిఓ ఫణీంద్ర, ఎంపిడిఓ, ఏఈఓ,ఏఓ ఉన్నారు.



## ఎమ్మెల్యే ఏలేటిని కలిసిన
## పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి



**నిర్మల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని అదిలాబాద్ - మెదక్ - నిజామాబాద్ - కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గురువారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల గురించి పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కళా సంగమం, సంగీత సాహిత్య సాంస్కృతికోత్సవానికి వెంకట్ ఎంపిక

**నిర్మల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ కు చెందిన పద్యకవి, బి. వెంకట్, శ్రీ వాగ్దేవి కళా పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 19, 20వ తేదీలలో హైదరాబాద్‌లోని కూకట్పల్లి లోగల భారత్ వికాస పరిషత్ వేదిక పైన జరిగే కళా సంగమం, సంగీత సాహిత్య, సాంస్కృతికోత్సవానికి ఎంపికైనారు. ప్రముఖులు పాల్గొనే ఈ సభలో వెంకట్ తెలుగు పద్యపఠనం చేయనున్నారు. ఈసందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
పట్టణంలో బీజేపీ నాయకుడు మెట్టుపల్లి జయరామారావుపై కాంగ్రెస్ నేతలు దాడి చేశారని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. గురువారం బీజేపీ కార్యాల యం నుంచి డీసీపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డీసీపీకి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడు తూ జిల్లాలో యేడాది నుంచి ప్రతిపక్ష నాయకులపై దాడులు జరుగుతున్నాయ న్నారు. జయరామా రావుపై ము గ్గురు యువకులు దాడి చేయడంతో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. ప్రశాంతంగా ఉన్న మంచిర్యాలలో అలజడులు సృష్టిస్తున్నారన్నారు. ఒక్క వ్యక్తి ఎమ్మెల్యే పేరు చెప్పి వసూళ్లకు పాల్పడుతు న్నా ఎమ్మెల్యే స్పందించడం లేదన్నారు. నాయకులు అశోక్, పురుషోత్తం, వెంకటేశ్వర్‌గౌడ్, ముకేష్‌గౌడ్, ఆంజనే యులు, హేమంత్‌రెడ్డి, లచ్చన్న, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 'ఏజెన్సీ ప్రాంత చట్టాలను పకడ్బందీగా అమలు చేయండి'



**ఇంద్రవెల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
ఏజెన్సీ ప్రాంత చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుడే కైలాష్ డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని స్థానిక ఆదివాసి అమరవీరుల స్థూపం వద్ద మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఆనాటి ఆదివాసీ యోధుల పోరాటాలు వారి ఉద్యమ స్ఫూర్తి ఫలితంగా రాజ్యాంగంలో 5,6 షెడ్యూల్‌లో పొందుపరిచిన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని దుయ్యబట్టారు. జి.ఓ నెం 3 ,1/70 , పీసా చట్టాలతో పాటు పోడు భూములకు పట్టాలిచ్చి ఆదివాసులకు శాశ్వత హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న ఉట్నూర్ మండల కేంద్రంలో నిర్వహించే చలో ఉట్నూర్ మహాధర్నను విజయవంతం చేసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మకి,రామారావ్, మండల అధ్యక్షుడు తొడసం ఇంద్రూ, అర్క ఒమేశ్, దకూర్. రామచందర్,మెస్రం గోవింద పాల్గొన్నారు.



## నేడు నిర్మల్‌కు ఉమ్మడి జిల్లా మంత్రి సీతక్క రాక
### ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం

**నిర్మల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర మంత్రి సీతక్క శుక్రవారం నిర్మల్‌కు రానున్నారు. ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్ నుండి బయలు దేరి రోడ్డు మార్గాన 11.30 గంటలకు నిర్మల్ జిల్లా కలెక్టరేట్ చేరుకుని మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు నిర్వహించే ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. త్వరలో ప్రభుత్వం చేపట్టబోయే రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల గురించి సమీక్షిస్తారు. అనంతరం నిర్మల్ నుండి బయలు దేరి ఇచ్చోడ చేరుకుని స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యాక్రమాల్లో పాల్గొని సాయంత్రం 5 గంటలకు అక్కడి నుండి తిరిగి హైదరాబాద్ వెళ్ళనున్నారు.

## సర్వేను వేగంగా పూర్తి చేయాలి

**కాగజ్‌నగర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి ఇంటింటి సర్వేను కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ.. ఎలాంటి తప్పులకు తావులేకుండా, త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పోతరాజు ఆలయానికి పోటెత్తిన భక్తులు

**కెరమెరి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
మండ లంలోని ఇందాపూర్ గ్రామసమీపంలో గల పోతరాజు ఆలయానికి భక్త జనం పోటెత్తింది. ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె గిరిజన సంప్రదాయ రీతిలో ప్రత్యేకపూజలు చేపట్టారు. మహా జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు మహారాష్ట్రనుంచి సైతం భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజనులు తమ సంప్ర దాయ రీతిలో లక్ష్మిపూజ చేశారు. పోతరాజు ధర్మరాజు, ఇతర దేవతామూర్తుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి నవదాన్యాలతో కూడిన నైవేద్యాన్ని సమర్పించారు. కొత్త నువ్వుల నూనెతో దీపం వెలిగించారు. అలాగే ప్రతియేటా ఇక్కడ నిర్వహించే కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ మోతీరాం, మాజీ జడ్పీటీసీ ధ్రుపతాబాయి, మాజీ వైస్‌ఎంపీపీ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సీఐ సత్యనారాయణ, ఎస్సై విజయ్ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమం లో



ఆలయ కమిటీ సభ్యులు సిడాం రాజు, సిడాం ధర్మ, పాండు రంగు, రాము, ఆత్రం ఆనంద్ రావు, సిడాం వంశీ యులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల జాబితా రూపకల్పనకు
# పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన

**వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**






**నిర్మల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ, వార్డు సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లతో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందేలా సమగ్ర లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపికను ఈనెల 19వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అర్హులను గుర్తించాలని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీకి కుటుంబ ఆదాయం, భూములు వంటి విషయాలను ప్రమాణికంగా తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వివిధ పథకాలకు సంబంధించి అధికారులు గుర్తించిన లబ్ధిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలనలో వివిధ పథకాలకై దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లు దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి పంటను సాగు చేస్తున్న భూములను పారదర్శకంగా గుర్తించాలని తెలిపారు. సాగుకు యోగ్యం కాని భూములు, గుట్టలు, వెంచర్లు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కోసం తీసుకున్న తదితర భూముల వివరాలు జాబితాలో ఉండరాదని, సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారదర్శకత, నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో తమ వివరాలు తెలియజేయాలని, ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ (6305646600)ను సంప్రదించాలన్నారు. సమావేశంలో నిర్మల్, భైంసా ఆర్డీఓ లు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, జెడ్పీ సిఈఓ గోవింద్, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డీఓ విజయలక్ష్మి, వ్యవసాయాధికారి అంజిప్రసాద్, డిఎస్ఓ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



### కొత్తపేటలో సాగుకు యోగ్యం
## కాని భూములపై సర్వే

**జన్నారం, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కొత్తపేటలో సాగుకు యోగ్యంకాని భూములపై మండల అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తపేట గ్రామ శివారులో స్థానిక తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓ అక్రమ్, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సాగుకు యోగ్యం కాని భూముల సర్వే నిర్వహించారు. రైతు భరోసా విషయమై ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను నిర్వహించామని వారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.

### వడ్డెర సంఘ భవనానికి
## ఎమ్మెల్యే ఏలేటి భూమి పూజ



**దిలావర్‌పూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం వడ్డేపల్లి గ్రామంలో వడ్డెర సంఘ నూతన భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. సంఘ భవనం మంజూరు చేయించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి ఈ సందర్భంగా సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు సంఘ పదాధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### హనుమాన్ ఆలయ షెడ్డు నిర్మాణానికి
## రెహమాన్ ఫౌండేషన్ సహకారం



**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ ఆవరణంలో రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ స్వచ్ఛంద సంస్థ ద్వారా షెడ్డు నిర్మాణం పని పూర్తి చేసి తన ఉదారతను చాటుకున్నారు. షెడ్డు నిర్మాణం పనులు పూర్తైన సందర్భంగా గురువారం రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ అండ్ గ్రామ నాయక్ రాథోడ్ కిరణ్ నాయక్ చేతుల మీదుగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**కడెం, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన గురువారం కడెం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొర్రిగూడెంనకు చెందిన రాజేందర్ (42) మద్యానికి బానిసయ్యాడు. మందు తాగొద్దని భార్య మందలించడంతో 13వ తేదీన రాత్రి పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పథకాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నా రు. గురువారం మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో చేపడుతున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా చేపట్టాలన్నారు. రైతుభరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం లేని భూముల వివరాలు నమోదు చేయకూడదన్నారు. వివిధ పథకాలపై ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణ కింద తీసుకున్న భూములకు రైతు భరోసా ఇవ్వకూడ దన్నారు. రాళ్లు, గుట్టలు గల భూములను పరిశీలించాలని సూచించారు. రేషన్‌కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో అనర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రోహిత్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సిబ్బంది ఉన్నారు.

## గిరిజనులు మూఢనమ్మకాలను వీడాలి




**కాసిపేట, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీ గిరిజనులు మూఢ నమ్మకాలను విడనాడాలని ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. గురువారం దేవాపూర్ పంచాయతీ పెద్దాపూర్‌కొలాంగూడలో నిర్వహించిన వైద్య శిబిరానికి ఆమె అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తు తం ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, అయినప్పటికీ కొందరు ఆదివాసీ గిరిజనులు నాటు వైద్యాన్ని నమ్మి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలను అందిస్తుం దని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గిరిజన గూడాల్లో మెగా వైద్య శిబిరాలను నిర్వహిం చాలని సూచించారు. గిరిజనుల గూడాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, గ్రిరావుపల్లిలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం, రహదారి సౌకర్యాలను మెరుగుపర్చాలని పీవో దృష్టికి తీసుకువెళ్లారు. ఆదివాసీ గిరిజనులు సంప్రదాయ వాయిద్యాలతో పీవోకు స్వాగతం పలికారు. కొమురంభీం జెండా గద్దె వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. 178 మందికి పరీక్షలు నిర్వహించి 35 మంది రక్తనమూనాలను సేకరించారు. డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్, ఐటీడీఏ అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ మనోహర్, డిప్యూ టీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్, ఆర్ఎంవో డాక్టర్ భీష్మ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికిరణ్, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

### రైతు భరోసాపై
## వ్యవసాయ అధికారుల సర్వే

**తలమడుగు, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాపై ఫీల్డ్ సర్వే గురువారం తలమడుగు మండలంలో ప్రారంభమైంది. ఇందులో భాగంగా రైతు భరోసాపై ఏవో ప్రమోద్ రెడ్డి వ్యవసాయ సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో సర్వే చేపట్టారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేస్తున్నారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా రూపొందిస్తున్నారు. అందుకోసమే క్షేత్రస్థాయిలో జాబితాను పరిశీలిస్తున్నారు.



## ఉరివేసుకొని ఆత్మహత్య

**ముథోల్ (తానూర్), జనవరి 16 (ప్రభాత సమాచారం)**
తానూర్ మండలంలోని మహాలింగి గ్రామానికి చెందిన సాహెబ్ రావు అనే వ్యక్తి మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం తానూర్ మండలంలోని మహాలింగి గ్రామానికి చెందిన సాహెబ్ రావు (43) గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో అప్పుల పాలయ్యాడు.. అప్పులు తీర్చలేక గురువారం గ్రామ శివారులో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసం కార్మికుల ధర్నా



**తాండూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

సమస్యలు పరిష్కరించాలంటూ గోలేటిలోని బెల్లంపల్లి ఏరియా జీఎం కార్యాలయం ముందు గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు విధిగా అండర్ గ్రౌండ్ అల వెన్స్ చెల్లించా లని, ఓసీలలో పనిచేస్తున్న డ్రైవర్లకు వోల్వో ఆపరేటర్లుగా గుర్తించి హైపవర్ వేతనాలు చెల్లించాలని, ఎస్ అండ్ పీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు వృత్తి పన్ను రద్దుచేసి ఉచితంగా యూనిఫాం అందజేయాలని, నర్స రీలో పనిచేస్తున్న కార్మికులకు సింగరేణి కాంటాక్ట్ కార్మికులుగా గుర్తించి సీఎం పీఎఫ్ అమలు చేయాలని, పనిని బట్టి సెమీస్కిళ్లు స్కిల్, హైస్కూల్ వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించి తదితర ప్ర ధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏరియా జీఎం శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్బర్ అలీ, బెల్లంపల్లి ఏరియా ఇంచార్జ్ బయ్య మొగిలి, బ్రాంచ్ గోలేటి బ్రాంచ్ సెక్రటరీ అశోక్, నాయకులు జగ్గయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కుస్తీ విజేత అబ్జల్ ఖాన్

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రంలో ప్రతిఏటా శ్రీ జగదాంబ దేవి మహా జాతర నిర్వహిస్తారు. ఈ జాతరలో కబడ్డీ, వాలీబాల్, కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. ఈ కుస్తీ పోటీల్లో తలపడేందుకు మహారాష్ట్ర, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి భారీగా మల్లయోధులు వచ్చారు. గురువారం జరిగిన కుస్తీ పోటీలో ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం ఇలియాస్ నగర్ కు చెందిన అబ్జల్ ఖాన్ విజేతగా నిలిచి రూ. 11వేలు నగదు బహుమతిని పొందారు.





# ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**ఉట్నూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆదిలాబాద్ విభాగానికి సంబంధించిన లోగోను ఉట్నూర్‌లో ఆయన ఆవిష్కరించారు. చాలామంది విద్యార్థులు అదేవిధంగా యువతి యువకులు తమకంటూ ఒక ప్రత్యేకమైన లక్ష్యం లేకుండా సమాజంలో పెడదారి పడుతున్నారన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాల వైపు పయనించాలంటే నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం



**బెల్లంపల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామని డీసీహెచ్ఎస్ డాక్టర్ కోటేశ్వర్ అన్నారు. గురువారం బెల్లంపల్లిలోని వంద పడకల ఏరియా ఆసుపత్రిని పరిశీ లించి మాట్లాడారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ డెలివరీలు చేస్తున్నామని, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులతోపాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం ఆసు పత్రిలో ఆయా వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. వైద్యుడు కిరణ్, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



**జైనూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

జైనూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావ్ ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్త చాటాలని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

# అత్యల్ప ఉష్ణోగ్రతల నమోదుపై ఆరా

**తాంసి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

భీంపూర్ మండలం అర్లి(టి)లోని వాతావారణ కేంద్రాన్ని తెలంగాణ స్టేట్ డెవలప్ మెంట్ ప్లానింగ్ సొసైటీ సీఈవో షేక్ మీరా తనిఖీ చేశారు. అర్లి(టి)లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దష్ట్యా హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బందం స్వయంచాలిక వాతావరణ కేంద్రాల (ఏడబ్ల్యూఎస్)ను తనిఖీ చేశారు. అర్లి(టి) ఏడబ్ల్యూఎస్ నమోదైన ఉష్ణోగ్రతలతో మాన్యువల్గా సైక్లోమీటర్ ద్వారా సరిచూసి ఎలాంటి తేడా కనిపించలేదన్నారు. వేకువ జామున 5 నుంచి 6 గంటల వరకు వాతావరణ నమోదు కేంద్రం వద్ద ఉష్ణోగ్రత నమోదుపై ఆరాతీశారు. వారి వెంట జిల్లా టెక్నికల్ అధికారి మనోహర్ ఉన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి : అదనపు కలెక్టర్ డేవిడ్



**సిర్పూర్ (టి), జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వపథకాల సర్వేను పకడ్బం దీగా నిర్వహించి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. గురువారం ఆయన వాంకిడి మండల కేంద్రంలో, సిర్పూర్(టి) మండలం లోని గోవింద్‌పూర్‌లో చేపడుతున్న రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మఇండ్లు, రైతుభరోసా సర్వేలను పరిశీలించారు. రైతు భరోసాకింద రాళ్లగుట్టలు సాగుకు యోగ్యం లేని భూముల వివరాలను నమోదు చేయ కూడదన్నారు. నిర్ణీతగడువులోగా సర్వేను పూర్తిచేసి, జాబితాను రూపొందించి గ్రామ సభల్లో ప్రవేశపెట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి భూక్య, తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీవో అజీజుద్దీన్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డు సోమేష్, కార్యదర్శి శివ, సర్వేయర్ రామకృష్ణ, సిర్పూర్ (టి)లో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్య నారాయణ, ఏవో గిరీష్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగజ్‌నగర్ టౌన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక సర్వేను గురు వారం అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అర్హుల జాబితాను సక్రమంగా రూపొందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, తహసీ ల్దార్ కిరణ్, ఏపీవో బుచ్చయ్య, సిబ్బంది, ఏవోలు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు. బెజ్జూరు మండలంలో ఈనెల 26నుంచి ప్రారంభించే నాలుగు కొత్తపథకాలకు లబ్ధిదారులను పారదర్శ కంగా ఎంపిక చేయా లని తహసీల్దార్ భూమేశ్వర్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21నుంచి గ్రామసభ లలో లబ్ధిదారుల జాబితా ఆమోదం పొందాలని సూచించారు. సర్వేలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీవో గౌరీశంకర్, ఏవో నాగరాజు, ఏపీవో రాజన్న తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వివిధ మండలాల్లో చేపడుతున్న సర్వేను తహసీల్దార్లు దత్తు ప్రసాద్‌రావు, సూర్యప్రకాష్, ఎంపీడీ వోలు అంజద్‌పాషా, రాజేందర్, మల్లేష్ గురువారం పరిశీలించారు. సర్వేను పారదర్శకంగా చేపట్టాలన్నారు. రైతుభరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యంలేని భూముల వివరాలు నమోదు చేయకూడ దన్నారు. వివిధ పథకాలపై ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ కింద తీసుకున్న భూములకు రైతు భరోసా ఇవ్వకూడదన్నారు.

## ఈ నెల 18న జవహర్

# నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష

## మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య

**మంచిర్యాల, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 18న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధి కారి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం కొరకు ఈ నెల 18న ఉదయం 11.30 గం॥ల నుండి మధ్యా హ్నం 1.30 గం॥ల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ట్రినిటీ ఉన్నత పాఠశాల, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కార్మెల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాల, చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మందమర్రి పట్టణంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

## కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి

# సభను జయప్రదం చేయాలి



**నిర్మల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

జనవరి 21నాటికి మార్క్సిస్ట్ మహోపాధ్యాయులలో ఒక్కరైనా కామ్రేడ్ లెనిన్ అమరుడై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జనవరి 21 న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను జయప్రదం చేయాలని జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి రాజన్న ఆధ్వర్యంలో గురువారం వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆర్ .రాం లక్ష్మణ్. ఎం .బక్కన్న. ఎస్ గంగన్న. మహేందర్. కుంచం ఎల్లయ్య. సుదర్శన్. తదితరులు పాల్గొన్నారు.





# అవకతవకలు లేకుండా సర్వే చేపట్టాలి

## 26 నుంచి 4 కొత్త పథకాలు - అధికారులు సమన్వయంతో పని చేయాలి - కలెక్టర్ దీపక్

**దండేపల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)** అవక తవకలు, పొరపాట్లు లేకుండా రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక జాబితాను తయారు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్సి పాలిటీలోని 5వ వార్డు, మండలంలోని ఎల్లారం, గుల్లకోట గ్రామంలో సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఫలాలు అందించేందుకే అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా అర్హులైన లబ్ధిదారునికి పథకాలు, ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని ఆదేశించారు. జాబితాను పరిశీలించి రేషన్ కార్డు దరఖాస్తుల పూర్తి వివరాలను నమోదు చేయా లని, నిబంధనలు తప్పకుండా పాటించాల న్నారు. మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, తహసీల్దార్ దిలీప్‌కుమార్, ఎంపీడీవో సరోజ తదితరులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రజలకు అందించే విధంగా అధికారులు పని చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ముత్యంపేట, చింతపల్లి, మేదరిపేట గ్రామాల్లో కొనసాగు తున్న రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వేను అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సం క్షేమ పథకాల ఎంపికపై సమగ్ర విచారణ జరిపి జాబితా రూపొందించాలని ఆదేశించారు. సర్వే విషయంలో సిబ్బంది ఎటువంటి పొరపాట్లు తావిఇచ్చిన కఠిన చర్యలు తప్పని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారి వార్షిక ఆదాయం 1లక్ష 50వేలు, ఎకరం భూమిలోపు ఉన్న వారు అర్హు లన్నారు. రేషన్ కార్డులో పేర్ల తొలగింపు, చేర్పు లు, నూతన రేషన్ కార్డులకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామాల్లో జరిగే గ్రామసభలో ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలన్నారు. తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపీ డీవో ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి అంజిత్, డిప్యూటీ తహసీల్దార్ విజయ, ఆర్ఐ భూమన్న, ఏఈవోలు, కార్యదర్శులు ఉన్నారు.

# ఆదివాసీ సంప్రదాయాలు గొప్పవి: ఏఎస్పీ చిత్తరంజన్

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

గిరిజన ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. గురువారం కెరమెరి మండలంలోని ఇంధాపూర్ గ్రామంలో నిర్వహించిన పోతురాజు ధర్మరాజు జాతరలో పాల్గొన్నారు. అనంతరం ఆయన గిరిజన సంప్రదాయ రీతిలో ప్రత్యేకపూజలు చేశారు. ఈ మహా జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు మహా రాష్ట్రనుంచి సైతం భక్తులు భారీగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు ఆయనకు తెలిపారు. సీఐ సత్యనారాయణ, ఇతర సిబ్బందితో కలిసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఏఎస్పీని సన్మానించారు.

## పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచేలా..

# విధులు నిర్వర్తించాలి

## జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

పోలీస్ శాఖ గౌరవం పెంచేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు సూచించారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఎస్ఐ లుగా పదోన్నతి పొందిన వాంకిడి ఏఎస్ఐ జాడీ శ్యాంరావు, సిర్పూర్ టౌన్ ఏఎస్ఐ యాదగిరి, రెబ్బెన ఏఎస్ఐ జి.లక్ష్మణ్ లను ఎస్పీ అభినందించారు. పదోన్నతి పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా, అంకితభావంతో పని చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.




## ఏప్రిల్ 1 నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆన్లైన్‌లోనే

**రెబ్బెన, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఏప్రిల్ 1 నుంచి సింగరేణి వ్యాప్తంగా అన్ని రకాల ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆన్లైన్ ద్వారానే జరుగుతాయని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో బుధవారం ఐటీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇప్పటివరకు ఉత్తర, ప్రత్యుత్తరాలు, సర్క్యులర్లు కాగితాలపైనే జరుగుతున్నాయన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఆన్లైన్ ద్వారా కొనసాగుతాయని తెలిపారు. సమాచారం మొత్తం ఆన్లైన్లో భద్రంగా ఉంటుందన్నారు. పేపర్స్ విధానంపై ఐటీ విభాగం అధిపతి ముజీబ్ అవగాహన కల్పించారు. ఎస్వోటూజీఎం రాజమల్లు, ప్రాజెక్టు అధికారి నరేందర్, పర్సనల్ మేనేజర్, తిరుపతి పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**వాంకిడి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మినగర్ కాలనీకి చెందిన ఆనంద్ రావు అనే వ్యక్తి ఇటీవల పక్షవాతం వచ్చి ఇంటి వద్దే బాధపడుతున్నాడు. విషయం తెలుసుకొన్న మండల టైగర్స్ క్లబ్ అధ్యక్షులు దీపక్ ముండే గురువారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అతనికి మనోధైర్యాన్ని నింపి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం నిత్యావసర సరుకులను అందజేశారు.



# రిమ్స్ ఆసుపత్రికి చెత్త బండ్లు అందజేత



**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు కృష్ణ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మూడు తోపుడుబండ్లతో పాటు ఒక రిక్షాను అందించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్ మా ట్లాడుతూ రిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చెత్త ఎక్కువగా ఉంటుందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని కృష్ణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ తోపుడు బండ్లు ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. రిమ్స్‌కు రెండు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఒకటి, ఒక రిక్షాను ఇచ్చారని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రికి ఏదో ఒక వస్తు రూపంలో అందిస్తే ఆస్పత్రి ఆ భివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వినోద్ బిల్ల, సూపర్ వైజర్లు రవి, ప్రకా ష్, జాకీర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హతమార్చిన భార్య

## పురుగుల మందు తాగించి హత్య

**తాండూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**



మద్యం మత్తులో ఉన్న భర్తను పురుగుల మందు తాగించి భార్య హతమార్చిన సంఘటన గురువారం కొమురం భీం జిల్లాలో చోటు చేసుకుంది, ఎస్ఐ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. రెబ్బెన మండల తక్కలపల్లి గ్రామానికి చెందిన పుప్పాల అమృత, విలాస్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నాడు. కొడుకు పుప్పాల సతీష్ (30) రజితను వివాహం చేసుకొని తల్లి ఇంటి పక్క రూములో నివాసం ఉంటున్నాడు. వ్యవసాయ కూలీ పనులు చేసుకునే సతీష్ ప్రతినిత్యం మద్యం తాగి ఇంటికి వచ్చేవాడు. దీంతో భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. గురువారం కూడా సతీష్ మద్యం తాగి వచ్చి అమ్మమ్మ ఇంటికి వెళ్లి పడుకున్నాడు. రజిత అక్కడికి వెళ్లి సతీష్ కి గ్లాస్ లో పురుగుల మందు పోసి తాగిస్తుండగా గ్రామానికి చెందిన గాజుల సందీప్ చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకునే సరికి సతీష్ చనిపోయాడు.

# వలస పక్షుల అందాలను చూసొద్దామా..!



**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని కాగజ్‌నగర్ డివిజన్‌లో శుక్రవారం నుంచి నిర్వహించనున్న మూడో విడత బర్డ్ వాక్ కార్యక్రమానికి అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగజ్‌నగర్, సిర్పూర్(టి), పెంచికల్పేట్, బెజ్జూర్ రేంజ్ పరిధిలో ఎంపిక చేసిన ప్రదేశాల్లో ఔత్సాహిక పక్షి ప్రేమికులు బర్డ్ వాక్ ఫెస్టివల్కు హాజరు కానున్నారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో పెద్దవాగు, ప్రాణహిత నదులతోపాటు అనేక వాగులు, ప్రాజెక్టులు, చెరువులు, నీటి కుంటలను ఆవాసంగా ఏర్పాటు చేసుకుని పక్షులు మనుగడ సాగిస్తున్నాయి. ప్రాణహిత, పెద్దవాగు సంగమ ప్రాంతంలో ఉన్న రాబందుల స్థావరం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గత రెండు విడతల్లో నిర్వహించిన బర్డ్ వాక్ కార్యక్రమంలో సుమారు 350 రకాల పక్షి జాతులను ఇక్కడ గుర్తించారు. అమూన్ ఫాల్కన్, సహీన్ ఫాల్కన్, కామన్ కింగ్ ఫిషర్, బ్లాక్ ఈగల్, స్పాట్ బిల్డ్ డక్, బ్లూత్రోట్ వంటి అరుదైన జాతులు వెలుగులోకి వచ్చాయి.



## సేవాలాల్ దీక్ష గురువును
# సన్మానించిన ఎమ్మెల్యే

**ముథోల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
సేవాలాల్ దీక్ష. గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ గురువారం బైంసాకు వచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మహారాజ్ను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. ఫిబ్రవరి 16న బాసరలో సేవాలాల్ జయంతి నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిపారు. ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశాబ్బాబు మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ కుబాసరతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. అప్పట్లో 45 రోజులపాటు అమ్మ వారి క్షేత్రంలో తపస్సు చేశారని గుర్తు చేశారు. ఈసారి బాసరలో పెద్ద ఎత్తున సేవాలాల్ జయంతి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గంగాపూర్‌లోని వేలంతో
# రూ.20.27 లక్షల ఆదాయం

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
రెబ్బెన మండలం గంగాపూర్‌లోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వేలం ద్వారా ఆలయానికి రూ.20.27 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11 నుంచి 13 వరకు మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించే జాతరలో కొబ్బరికాయలు, లడ్డూ ప్రసాదం, పులిహోర విక్రయం, తైబజార్, వాహనాల పార్కింగ్, కొబ్బరిముక్కలను పోగు చేయడానికి గురువారం ఆలయ ప్రాంగణంలో వేలం నిర్వహించారు. టెంకాయ విక్రయం కోసం రూ.2.38 లక్షలు, లడ్డూ, పులిహోర విక్రయం కోసం రూ.4.46 లక్షలు, తైబజార్ నిర్వహణకు రూ.10.92లక్షలు, వాహనాల పార్కింగ్ రూ.2.21 లక్షలు, కొబ్బరి ముక్కలు పోగు చేసేందుకు నిర్వహించిన వేలం ద్వారా రూ.30వేల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. గత ఏడాది వేలంలో ఆలయానికి రూ.16.93లక్షల ఆదాయం రాగా, ఈసారి రూ. 3.34 లక్షలు రావడం విశేషం.

# వేతనాలు చెల్లించాలని వినతి

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్‌కు గురువారం వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ డీఎంఈ పరిధిలో ఏరియాస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న కార్మికులకు బడ్జెట్ రాలేదనే నెపంతో కాంట్రాక్టర్లు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. చట్ట ప్రకారం సెలవులు కూడా అమలు చేయడం లేదన్నారు. జీవో 60 ప్రకారం ప్రతి నెలా 6లోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు శంకర్, శ్రీశైలం, గుణవంత్ రావు, మారుతి, నీల, కమల తదితరులు పాల్గొన్నారు.



# భూముల సరిహద్దులు చూపించండి

తహసీల్దార్‌కు పొట్టపల్లి(కే) గ్రామస్తుల వినతి

**లక్ష్మణచాంద, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొట్టపెల్లి గ్రామంలోని ప్రభుత్వ భూముల సరిహద్దులు చూపాలంటూ గ్రామస్తులు తహసీల్దార్ జానకికి విన్నవించారు. మండలంలోని పొట్టపల్లి(కే) గ్రామానికి చెందిన వందల మంది గ్రామస్తులు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఐదేళ్లుగా తమ గ్రామంలోని సర్వే నంబర్ 1, 2, 3, 4లలోని ప్రభుత్వ భూముల సరిహద్దులను చూపాలంటూ అధికారులకు విన్నవిస్తున్నామని తెలిపారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇది వరకే గ్రామంలోని ప్రభుత్వ భూములను మండల సర్వేయర్తో సర్వే చేయించామని తహసీల్దార్ తెలిపారు. ప్రస్తుతం మండలంలో పలు సంక్షేమ పథకాల సర్వే ఉందని, అధికారులు సర్వే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. వారంలో సర్వే పూర్తి అవుతుందని తెలిపారు. అనంతరం ఏడీ వ్యవసాయ శాఖ అధికారి గ్రామానికి వచ్చేందుకు అధికారి నుంచి తగిన సమయం తీసుకుంటామని, అందుకు కనీసం 15 రోజుల కావాలని కోరారు. ఏడీ సమయం ఇవ్వగానే గ్రామానికి వచ్చి ప్రభుత్వ భూముల సరిహద్దులు చూపిస్తామన్నారు. తహసీల్దార్ హామీతో గ్రామస్తులు వెనుదిరిగారు.



# సర్వే ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు

**సిర్పూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించనున్నట్లు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తెలిపారు. సిర్పూర్(టి) మేజర్ పంచాయతీ పరిధిలోని గోవిందపూర్ కాలనీ, వాంకిడి మండలం, రెబ్బెన మండలం కైరిగాంలో గురువారం సర్వేను పరిశీలించారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందాలన్నారు. దరఖాస్తుదారుల వివరాలతో జాబితా రూపొందించి గ్రామ స భల్లో చర్చించాలని ఆదేశించారు. వ్యవసాయానికి యోగ్యం కాని భూముల జాబితా తయారు చేయాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, డీఎల్పీవో ఉమర్ హుస్సేన్, తహసీ ల్దార్లు రామ్మోహన్ రావు, రియాజ్ అలీ, శ్రీ నివాస్, మండల వ్యవసాయ అధికారి దిలీప్, ఎంపీవో జావిద్, ఎంపీడీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు మీనాక్షి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోతురాజు, ధర్మరాజుకు ప్రత్యేక పూజలు



- తరలివచ్చిన ఉమ్మడి జిల్లా ఆదివాసీలు
- ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు
- మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు..
- సంప్రదాయ నృత్యం చేస్తున్న మహిళలు

**కెరమెరి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
కెరమెరి మండలం సావర్ ఖేడా, ఇందాపూర్ గ్రామాల సమీపంలో కొలువైన పోతురాజు ఆలయానికి గురువారం భక్తులు పోటెత్తారు. స్థానికులతోపాటు ఉట్నూర్, వాంకిడి, తిర్యాణి, ఇంద్రవెల్లి, ఆసిఫాబాద్, నార్నూర్, ఆదిలాబాద్ తో పాటు మహారాష్ట్రలోని జివితి ప్రాంతం నుంచి వందలాది మంది తరలివచ్చి పోతురాజు, ధర్మరాజుకు మొక్కులు చెల్లించుకున్నారు. దేవతలకు మేకలు, కోళ్లు బలిచ్చి జెండాలు అభిషేకించారు. మైసమ్మకు నూనెతో అభిషేకం చేశారు. కొలాం సంప్రదాయం ప్రకారం ఆదివాసీలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. భీమదేవర, నాలుగు గోత్రాల జెండాలకు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఏపీవో(పీవీటీజీ) మెస్రం మనోహర్, మాజీ ఎంపీపీ మోతీరాం, మాజీ జెడ్పీటీసీ దుర్పతబాయి ప్రత్యేక పూజలు చేశారు. సీఐ సత్యనారాయణ, ఎస్సై గుంపుల విజయ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు సిడాం రాజు, సిడాం ధర్ము, సిడాం చిన్నభీము, సిడాం కట్టి తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి ఫలితంమే ఎస్టీపీపీకి అవార్డులు



**మంచిర్యాల, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
ఎస్టీపీపీ అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషి ఫలితంగా వరుసగా నాలుగు అవార్డులు అందుకున్నామని ఆ సంస్థ ఈడీ రాజశేఖర్ రావు అన్నారు. మండలం కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు(ఎస్టీపీపీ)లోని అడ్మిన్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. వరుసగా బెస్ట్ వాటర్ ఎఫిషియెంట్ అవార్డు, గ్రీన్ ఎన్విరో సేఫ్టీ అవార్డు, బెస్ట్ జీరో లిక్విడ్ డిశ్చార్జ్ ప్లాంటు ఆఫ్ ది ఇయర్ అవార్డులు సాధించడం గర్వకారణమని తెలిపారు. జాతీయ స్థాయిలో ఢిల్లీ కేంద్రంగా సాగిన అవార్డు ప్రదానోత్సవంలో ఎస్టీపీపీ అధికారులు అవార్డులు అందుకోవడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో అన్ని రంగాల్లో ముందంజలో నిలపడానికి అందరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. అందం చీఫ్ జెస్సింగ్, జీఎంలు శ్రీనివాసులు, ఎస్ఎన్. ప్రసాద్, డీజీఎం పంతులా, సేఫ్టీ అధికారి పులి సురేశ్, సీఎంవోఏఐ అధ్యక్షులు సముద్రాల శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారం పాల్గొన్నారు.

## 'ఒప్పందాలు అమలు చేయడంలో
# యాజమాన్యం విఫలం




**రెబ్బెన, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
2022 సెప్టెంబర్‌లో సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాలను అమలు చేయడంలో యాజమాన్యం విఫలమైందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అక్బర్ అలీ ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనల్లో భాగంగా గురువారం గోలేటి టౌన్షిప్లోని జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని, అప్పటివరకు జీవో 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అండర్ గ్రౌండ్లో పనిచేస్తున్న వారికి అలవెన్స్ చెల్లించాలన్నారు. మైన్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ కాంట్రాక్టు కార్మికుడికి సిక్, పండుగ సెలవులు మంజూరు చేయాలన్నారు. నాగాల పేరిట కాంట్రాక్టు కార్మికుల నుంచి రికవరీ చేస్తున్న ఫైన్ విధానాన్ని రద్దు చేయాలని, ఓసీపీల్లో పనిచేస్తున్న డ్రైవర్లను వోల్వో ఆపరేటర్లుగా గుర్తించి హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు వృత్తిపన్ను రద్దు చేసి ఉచితంగా యూనిఫాం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏరియా జీఎం శ్రీనివాస్కు వినతిపత్రం అందించారు. కార్యక్రమాల్లో బ్రాంచి ఉపాధ్యక్షుడు బయ్య మొగిళి, నాయకులు జగ్గయ్య, మారం శ్రీనివాస్, రాయిల్ల నర్సయ్య, అశోక్, సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేతో డిగ్రీ బైంసా
# కళాశాల అధ్యాపకుల భేటీ

**భైంసా, జనవరి 16 (ప్రభాత సమాచారం)**
బైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం గురువారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తో భేటీ అయ్యారు. ప్రభుత్వం పీఎం ఉషా కింద కళాశాలకు ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంతో పనులు సత్వరమే ప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా కళాశాల సౌకర్యాలు, విద్యార్థుల చదువుల అంశంపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ప్రిన్సిపాల్ బుచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్, అధ్యాపకులు సుధాకర్, పీజీ రెడ్డి, శంకర్, ఓం ప్రకాష్, భీమ్రావ్, తదితరులు ఉన్నారు.





## లింగనిర్ధారణతో ఫలితాలు

**జన్నారం, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

కొత్త సాంకేతికతలో భాగంగా పశువుల్లో లింగనిర్ధారిత కృత్రిమ గర్భం వల్ల ఆడదూడలు జన్మిస్తాయని, ఈ పద్ధతి ద్వారా మంచి ఫలితాలు సాధించి రైతులకు లబ్ధి చేకూరుతుందని జిల్లా పశు వైద్యాధికారి శంకర్, ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి శాఖ అధికారి రామారావు రాథోడ్ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 26 గేదెజాతి పశువులు, 39 ఆవులకు ఉచిత గర్భకోశవ్యాధి నివారణ, పశు వైద్య చికిత్సలు, కృత్రిమ గర్భధారణ పరీక్షలు చేశారు. ఉచిత గర్భధారణ ద్వారా జన్మించిన 19 దూడలకు నట్టల నివారణ మందులు అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల్లో లింగ నిర్ధారిత కృతిమ గర్భధారణ వల్ల 90 శాతం ఆడదూడలు జన్మిస్తాయని, ఈ ప్రక్రియను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు మందులు పంపిణీ చేశారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ జాడి గంగాధర్, పంచా యతీ కార్యదర్శి ఎం.లావణ్య, గోపాలమిత్ర జిల్లా సూపర్వైజర్ ఏ.రవి, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## కల్యాణం.. కమనీయం

### భక్తులతో కిక్కిరిసిన ఆలయం

**తాంసి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

భీంపూర్ మండలం నిపాని శ్రీభూగోదా సహిత వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం చివరిరోజు వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అంతకుముందు పద్మావతి, లక్ష్మీదేవి, వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఉత్సవమూర్తులను ఉంచి ఆలయ వ్యవస్థాపకుడు శివదత్తగిరి మహరాజ్, పండితులు నేరెళ్ల కళ్యాణాచార్యులు, ఉమాకాంత్ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణాన్ని వీక్షించేందుకు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధికసంఖ్యలో రాగా, ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతాంగే బ్రహ్మనంద్, జిల్లా నాయకుడు పాయల్ శరత్ తదితరులు బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. సామాజిక కార్యకర్త బండారి దేవన్న, కొండయ్య చౌదరి తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## నవోదయ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**మంచిర్యాల, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 18న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో యాదయ్య సూచించారు. గురువారం మంచిర్యాలో చీఫ్ సూపరింటెండెంట్, సెంటర్ లెవల్ అబ్జర్వర్లకు పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఆరో తరగతి ప్రవేశం కోసం నిర్వహించే పరీక్షకు లక్షెట్టిపేట, మందమర్రి, చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు 1383 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఉదయం 10గంటలకు కేంద్రాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. హాల్టికెట్లు జవహర్ నవోదయ అధికారిక వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్టికెట్లలో లక్షెట్టిపేట, మంచిర్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు పరీక్ష కేంద్రాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు గా గుర్తించాలని తెలిపారు. సమావేశంలో నవో దయ పరీక్షల జిల్లా నిర్వాహకుడు రామయ్య, ఏసీజీఈ దామోదర్రావు, సీఎస్, సెంటర్ లెవల్ అబ్జర్వర్లు పాల్గొన్నారు.




### ముగిసిన ఎంపీఎల్

## సీజన్-2 క్రికెట్ పోటీలు

### విజేత జట్టుకు బహుమతి రూ. లక్ష నగదు

**రామకృష్ణాపూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల స్థానిక శివాజి గ్రౌండ్లో పది రోజుల పాటు నిర్వహించిన ఎంపీఎల్ 2025 క్రికెట్ మ్యాచ్ సీజన్-2 పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల్లో విజేతగా గుడిపేట టైటాన్స్ జట్టు, రన్నర్స్ స్థానంలో ఎన్టీఆర్ నగర్ జట్టు నిలిచింది. విజేత జట్టుకు అంజనీపుత్ర ఛైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి చేతుల మీదుగా రూ.లక్ష రూపాయల నగదు ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీని అందజేశారు. రన్నర్ జట్టుకు రూ.50 వేలు నగదును అందించారు. ఐపీఎల్ తరహాలో మంచిర్యాల పట్టణంలో ఎంపీఎల్ నిర్వహించిన గురూస్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులను గుర్రాల శ్రీధర్ అభినందించారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, బింగి శివకిరణ్, డాక్టర్ ప్రశాంత్, శ్రీనివాస్, బొంతల శివ, కోకాకోలా లక్ష్మణ్, సూరినేని కిషన్, కాసర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల ధనదాహానికి కరిగిపోతున్న కొండలు

**దండేపల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

కాంట్రాక్టర్ల ధనదాహానికి కొండలు కరిగిపోతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకపోయినా అక్రమంగా గుట్టను తవ్వి మట్టిని తరలించుకుపోతున్నా అడిగేవారు లేరు. కాంట్రాక్టర్లకు రాజకీయ నాయకుల మద్దతు ఉండడంతో మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. కంటి తుడుపు చర్యగా అప్పుడప్పుడు వాహనాలను పట్టుకొని జరిమానాలు విధిస్తూ సరిపెడుతున్నారు. మందమర్రి మండలంలోని బొక్కల గుట్టతోపాటు దండేపల్లి మండలంలోని పుణ్యక్షేత్రమైన గూడెం సత్యనారాయణ స్వామి గుట్టను కూడా నామరూపాల్లేకుండా కొల్లగొడుతున్నారు. బొక్కల గుట్ట, గూడెం గుట్టల్లో మట్టి తవ్వకాలకు ఉన్న పరిమితులు దాటి తవ్వకాలు చేపడుతున్నా అడిగే వారు లేరు. నిత్యం వందలాది ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ అక్రమంగా లక్షలు గడిస్తున్నారు. మట్టి తవ్వకాలకు నిబంధనల మేరకు ఒక్కో క్యూబిక్ మీటర్కు రూ.75 అడ్వాన్స్ రాయల్టీ, 30 శాతం డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎంఎఫ్టీ), 2 శాతం స్టేట్ మినరల్ ఎక్స్ప్లోరేషన్ ట్రస్టు(ఎస్ఎంఈటీ) ఫీజులతో పాటు 2 శాతం ఆదాయ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. మట్టితవ్వకాలు జరిపే సమయంలో ప్రతిసారీ మళ్లీ పర్మిట్లు తీసుకోవలసి ఉంటుంది. ఇవేమీ చెల్లించకుండానే నిత్యం దాదాపు 500 క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించుకుపోతున్నట్లు సమాచారం. గుట్టల నుంచి తవ్విన మట్టిని ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తున్న వారు కోట్లు గడిస్తుండగా, ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడుతోంది. మట్టితో పాటు పర్మిట్లు లేకుండా గుట్టల్లో రాయి తవ్వకాలు చేపడుతూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇద్దరు వ్యక్తులకు 1.10 ఎక రాలు, 2 ఎకరాల చొప్పున లీజుకు ఇస్తూ మైనింగ్ శాఖ పర్మిట్లు జారీ చేసింది. సదరు కాంట్రాక్టర్లు తమ పరిధి దాటి తవ్వకాలు జరుపుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఎక్కువ తవ్వకాలు జరిపిన ఇద్దరు లీజుదారులకు మైనింగ్శాఖ అధికారులు జరిమానాలు సైతం విధించారు. రాయల్టీ చెల్లించకుండా తవ్వకాలు జరిపిన క్వారీ నిర్వాహకులకు అధికారులు జరిమానా విధించారు. బొక్కలగుట్ట మండలం తిమ్మాపూరుకు చెందిన భీమ సుధాకర్కు రూ. 1.46 కోట్లు, పులిమడుగు గ్రామానికి చెందిన భుక్య మోహన్కు రూ.1.62 కోట్లు జరిమానా విధించడం గమనార్హం. అయినా లీజుదారుల్లో మార్పులు రావడం లేదు. ఇదిలా ఉండగా వారికి అధిక మొత్తంలో జరిమానాలు విధించగా అవి చెల్లించకపోవడం, కోర్టులో కేసులు ఉండడంతో ఈ రెండు క్వారీల అనుమతులు ప్రభుత్వం రద్దు చేసింది. అయినప్పటికీ యథావిధిగా క్వారీల నుంచి మొరం, రాయి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. స్థానికంగా ఓ పలుకుబడి కలిగిన నేత ఈ అక్రమ



వ్యవహారం చేస్తూ దండుకున్నట్లు ఆరోపణలున్నాయి. అలాగే గూడెం గుట్ట నుంచి పెద్ద మొత్తంలో మొరం, బండ అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. గుట్టలు, ఇతర ప్రభుత్వ భూముల నుంచి రాళ్లు, మట్టి తవ్వకాలపై నిఘా వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం డీజీపీఎస్, ఈటీఎస్ అనే డిజిటల్ సర్వే బాధ్యతలను మహారాష్ట్రలోని నాగపూర్ చెందిన ఓ ఏజెన్సీకి అప్పగించింది. ఆయా స్థలాల్లో జరుగుతున్న తవ్వకాలపై ఈ సంస్థ ఎప్పటికప్పుడు శాటలైట్తో నిఘావేసి, సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలి. గుట్టలు, ప్రభుత్వ స్థలాల్లో అనుమతులున్న కాంట్రాక్టర్లు తమ పరిధిలోనే తవ్వకాలు చేపడుతున్నారా, అక్రమాలకు పాల్పడుతు న్నారా గమనించాల్సి ఉంది. దీంతో పాటు ఎంత విస్తీర్ణంలో రాయి, సర్వే జరిపి మైనింగ్ శాఖ అధికారులకు రిపోర్టు చేయాలి. ఆయా సంస్థలు ఎలాంటి సర్వే జరుపకపోవడంతో వ్యాపారం జోరుగా సాగుతోంది.

## నాగోబా జాతర ఏర్పాట్లు ముమ్మరం

**ఇంద్రవెల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

పుష్యమాస అమవాస్యను పురస్కరించుకుని ఈ నెల 28న మెస్రం వంశీయుల మహాపూజలతో ప్రారంభం కానున్న కేస్లాపూర్ నాగోబా జాతర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జాతరకు వచ్చే మెస్రం వంశీయులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ చంద్రమోహన్ తెలిపారు. మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయ పరిసర ప్రాంతంలో చేపట్టిన మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణ పనులు, తాగునీటి ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాగునీరు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, పారిశుధ్య నిర్వహణ పనుల



కోసం రూ.24 లక్షలతో ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఐటీడీఏ ద్వారా నిధులు మంజూరు అయితే భక్తులకు ఎలాంటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**లక్ష్మణచాంద, జనవరి 16 (ప్రభాత సమాచారం)**



ఈ నెల 13న మద్యం మత్తులో పురుగుల మందు తాగిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సుమలత తెలిపారు. మండలంలోని మల్లాపూర్కు చెందిన సిలారి సురేష్ (22) ఉపాధి నిమిత్తం దుబాయ్కి వెళ్లి ఐదునెలల క్రితం ఇంటికి తిరిగి వచ్చాడు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 13న మద్యం మత్తులో తమ చేనులో పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో నిజామాబాద్లోని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. మృతుని తల్లి సిలారి ముత్తవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఛార్మింగ్ లుక్‌లో..



అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. 'ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు' అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన–దర్శకత్వం: మారుతి.

## ఆ ఇద్దరు స్టార్ హీరోల కారణంగా నిద్రలేని రాత్రులు గడిపాను
### వైరల్‌గా యంగ్ హీరోయిన్ కామెంట్స్



**యంగ్ బ్యూటీ నిధి అగర్వాల్ ప్రజెంట్ 'ది రాజాసాబ్' 'హరిహర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ స్పిరిట్' చిత్రాలతో బిజీగా ఉంది. ఈ రెండు సినిమాల షూగింగ్‌లో ఒకేసారి పాల్గొంటున్న ఈ బ్యూటీ.. గత మూడేళ్లుగా మరో చిత్రం అనౌన్స్ చేయలేదు. అంతే కాకుండా.. ఈ రెండు చిత్రాల రిలీజ్ తర్వాత తన కెరీర్ మంచి మలుపు తిరుగుతుందని భావిస్తున్న నిధి అగర్వాల్.. 'రాజాసాబ్, హరిహర వీరమల్లు' చిత్రాల కోసం చాలా కష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి.. ఈ సినిమా విశేషాలను పంచుకుంది. 'గత రెండు నెలలుగా నేను నాన్ స్టాప్‌గా షూటింగ్స్‌లో పాల్గొంటున్నాను. దానికి గ్రేట్ ఫుల్‌గా ఫీల్ అవుతున్నాను. ఎలాంటి కంప్లెయింట్స్ లేవు. పవన్ కల్యాణ్‌తో 'హరిహర వీరమల్లు', ప్రభాస్‌తో 'రాజాసాబ్' సినిమాలు చేస్తున్నాను. రెండు సినిమాల చిత్రీకరణ నాన్ స్టాప్‌గా జరుగుతున్నాయి. దీంతో ఒకే రోజు రెండు సినిమాల షూటింగ్‌లో పాల్గొనాల్సి వస్తోంది. హాఫ్ డే విజయవాడలో, హాఫ్ డే హైదరాబాద్‌లో ఉంటున్నారు. 7- 12 గంటల వరకూ విజయవాడలో వీరమల్లు షూటింగ్ చేసి, మధ్యాహ్నం 2-3 గంటల మధ్య ఫ్లైట్‌లో హైదరాబాద్ వచ్చేదాన్ని. అనంతరం సాయంత్రం 4-10 గంటల వరకూ రాజాసాబ్ షూటింగ్‌లో పాల్గొన్నాను. ఆ తర్వాత రాత్రి 11 గంటలకు కారులో హైదరాబాద్ నుంచి బయలుదేరి, ఉదయం 4 గంటలకు విజయవాడకు చేరుకునేదాన్ని ఎంత నిద్రపోయినా ఆ కార్లోనే, ఇదీ నా బిజీ షెడ్యూల్. అలా 10 రోజులు కంటిని నిద్ర లేకుండా, ఒంటికి రెస్ట్ లేకుండా షూటింగ్స్ చేశాను' అంటూ చెప్పుకొచ్చింది.**

## అందుకే సినిమాలు ఎక్కువగా చేయడం లేదు : బ్రహ్మానందం




కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా వేడుకలో పాల్గొన్న బ్రహ్మి మాట్లాడుతూ.. తాను సినిమాలు చేయడం లేదని ఈ మధ్య కొందరూ అంటున్నారు. అలాగే బ్రహ్మి బాగానే చేస్తున్నాడు కానీ ఇంతకుముందు చేసినట్లు చేయట్లేదు అని కామెంట్లు కూడా వినిపించాయి. అయితే దీనికి కారణం నా వయసు. మన వయసును మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే ఇంతకుముందు చేసినట్లు ఇప్పుడు చేయాలంటే కుదరదు. ఇంతకుముందు చాలా యాక్టివ్‌గా చేసేవాడిని కానీ ఇప్పుడు అలా లేదు. అందుకే సినిమాలు తగ్గించాను. అంతేగానీ నాకు అవకాశలు రాకపోవడం.. లేదా చేయలేక కాదు.. 30 ఇయర్స్ ఇండస్ట్రీ అన్న పదాలు మెడలో తగిలించుకోవడానికే పనికి వస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు మనల్ని మనం చెక్ చేసుకుంటూ ఉండాలి అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.

## అజిత్ 'పట్టుదల' ఫస్ట్‌లుక్ విడుదల




తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి' . ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకు జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్– త్రిష కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.



# వరుస దాడులతో బెంబేలెత్తుతున్న నటులు

- సైఫ్ అలీఖాన్ దాడిలో కీలక విషయాలు
- దాడి వెనుక ఇంట్లోవారి హస్తం..?



బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దాడి జరిగిన బాంద్రా నివాసానికి చేరుకొని కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. నిందితుడి కోసం సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలించారు. ఈ క్రమంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాడి ఘటన జరగడానికి రెండు గంటల ముందు వరకూ సైఫ్ నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఎవరూ ప్రవేశించలేదని తేలింది. సీసీటీవీ ఫుటేజ్‌లో ఎవరూ అనుమానాస్పదంగా కూడా కన్పించలేదు. దీంతో ఇంట్లో ఉన్న వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో ఒక డక్ట్ ఉందని, అది అతని బెడ్ రూమ్‌లో తెరుచుకుంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నిందితుడు అక్కడి నుంచే అతని ఇంట్లోకి ప్రవేశించి ఉండొచ్చన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ దాడిలో సైఫ్ అలీఖాన్‌తోపాటు అతని నివాసంలోని మహిళా సిబ్బంది కూడా కత్తిపోట్లకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సదరు మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వెల్లడిరచారు. మరోవైపు సైఫ్ అలీఖాన్ సిబ్బందిలోని ఐదుగురిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు.

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడిరచారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది.

### సైఫ్ అలీఖాన్‌పై దాడి ఎంతగానో కలిసివేసింది : చిరంజీవి

హైదరాబాద్: బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

### బాంద్రా ప్రాంత సురక్షితంపై అనుమానాలు

అయితే సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన అనంతరం అతడు ఉంటున్న బాంద్రా ప్రాంతం సురక్షితమేనా అని ఇప్పుడు సందేహాలు వస్తున్నాయి. ఎందుకంటే ఇప్పటికే ఈ ప్రాంతంలో నివసిస్తున్న బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్‌పై లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ దాడి జరగడమే కాకుండా.. అతడి మిత్రుడు మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని ఇటీవలే కాల్చి చంపింది. అయితే ఈ ఘటనలతో ఇప్పటికే బాంద్రా ఏరియా హై అలర్ట్ అవ్వగా.. తాజా ఘటన షాక్‌కి గురిచేసింది. ముంబైలోని బాంద్రా ఏరియా బాలీవుడ్ సెలబ్రిటీలతో పాటు ప్రముఖుల నివాసాలకు ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సల్మాన్ ఖాన్, సైఫ్ అలీఖాన్‌తో పాటు షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్, రణబీర్ కపూర్, సంజయ్ దత్, రేఖ, జీనత్ అమన్, అనన్య పాండే, ఫర్హాన్ అక్తర్ తదితరులు ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. అయితే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్‌పై బెదిరింపులతో పాటు ఇప్పుడు సైఫ్‌పై జరిగిన ఘటనలు చూస్తుంటే.. బాంద్రా ప్రాంతం సురక్షితమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం ఈ ఘటనలు సీరియస్‌గా తీసుకోకపోతే.. భవిష్యత్తులో మరిన్ని సంఘటనలు జరుగనున్నట్లు సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి.

### మిగిలిన వారు సేఫ్‌గా ఉన్నారు : కరీనాకపూర్

ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. 'నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో చోరీకి యత్నం జరిగింది. ఓ దుండగుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబంలోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు' అని పేర్కొంది. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.

### దాడి జరగక ముందు కరీనాకపూర్ ఫ్రెండ్స్‌తో పార్టీ

కాగా, దాడి ఘటనకు ముందు సైఫ్ అలీఖాన్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ తన ఫ్రెండ్స్‌తో పార్టీ చేసుకున్నట్లు తెలిసింది. తన సోదరి కరిష్మా కపూర్, స్టార్ నటి సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి డిన్నర్ డేట్‌ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కరీనా కపూర్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. ఈ ఫొటోకు 'గర్ల్స్ నైట్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌గా మారింది.

# పూత లేక.. మామిడి రైతు దిగాలు

- చెట్లకు నామమాత్రపు పూత
- ప్రతీ సీజన్‌లో తప్పని తిప్పలు
- ఈ యేడాది ప్రతికూల వాతావరణం
- చిగురాకులు.. మామిడి పూతకు ముప్పు
- ఒక ఏడు పూస్తే.. రెండేళ్లు కాతకు రావు
- వరుస నష్టాలు.. మామిడిని తొలగిస్తున్న రైతులు
- దిగుబడిపై మామిడి రైతులు దిగులు



**మంచిర్యాల, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

వాతావరణ పరిస్థితులు అన్నీ అనుకూలిస్తే.. మామిడి చెట్లు శివరాత్రి వరకే శివలింగమంత సైజులో ఉండే కాయలు కాస్తాయి. అక్టోబర్‌లోనే మామిడి సీజన్ ప్రారంభమై డిసెంబర్ చివరి నాటికి తోటలు 90 శాతం పూత పూసి మామిడి పంట పిందె దశకు చేరుకుంటుంది. అలాంటిది.. ఈ సారి జనవరి రెండవ వారం దాటినా పూత పూయలేదు. ఫలితంగా తోటల్లోని చెట్లు మొండిగా దర్శనమిస్తున్నాయి. ఇందుకు వాతావరణ మార్పులు, అధికమైన చలి తీవ్రతే కారణమని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే.. ఈ సారి మామిడి పంట దిగుబడులు లేనట్టేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే.. మామిడి పండ్లతో కోట్లల్లో వ్యాపారం నిర్వహించే పండ్ల వ్యాపారులు, మామిడి పండ్లను ఆస్వాదించే ప్రియులు నిరాశ చెందుతున్నారు. మామిడి రైతుల ఆశలు గల్లంతయ్యాయి. ఏ తోటకెళ్లి చూసినా.. ఒక్క మామిడి కాయ కనిపించడం లేదు. కనీసం పెట్టుబడి తిరిగి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. దిగుబడి లేదని తెలిసి మామిడి కొనుగోలు చేయాల్సిన వ్యాపారులు తోటల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు రూ.400 కోట్ల వ్యాపారంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా 26 వేల హెక్టార్లలో మామిడి తోటలు సాగయ్యాయి. జిల్లాలో బంగెనపల్లి, దసేరి, లంగ్డా, చెక్కర గుంటి, చెరుకు రసాల వంటివి 50 రకాలు సాగవుతున్నాయి. వీటితోపాటు పచ్చడి రకాలు కూడా పండుతాయి. వాతావరణం అనుకూలంగా ఉంటే జిల్లాలో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల పంట చేతి కొచ్చేది. కానీ.. ఈ ఏడాది ఐదు శాతం కాయలు తోటల్లో కనిపించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ప్రతికూల వాతావరణం..

వాతావరణంలో మార్పులు మామిడి పంటలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఆశించిన మేర వర్షాలు కురవక పోవడం, నేలలో తేమ శాతం పడిపోవడంతో సకాలంలో చెట్లు చిగురించక.. పూత రాకుండా పోయింది. దీనికితోడు తెగుళ్లు వచ్చాయి. మామిడి చెట్లు చిగురించే సమయంలో ఆకులపై లీఫ్ వెబ్బర్(బల్లిపాతర) వచ్చింది. చిగురించే కొనలపై బల్లి పాతర చుట్టుకోవడంతో పూతకు అడ్డుపడింది. దీంతో దాదాపు చెట్టు నిండా రావాల్సిన పూత 20 శాతం కూడా రాలేదు. నవంబర్‌లో రావాల్సిన పూత జనవరి చివరి వరకు కూడా రాలేదంటున్నారు. పిందే పట్టాల్సిన పూత కూడా చివరి దశలో రాలిపోతుందంటున్నారు. పోనీ ఆలస్యంగా పూత వస్తుందనుకుంటే పొగ మంచు, చలి తీవ్రత, మబ్బులు రావడంతో ఏం చేయలేని పరిస్థితి వచ్చిందంటున్నారు. అసలు పూత, కాత రాకుండా పోయిందని బోరుమంటున్నారు. వాతావరణ ప్రభావంతో రైతులు కోలుకోలేని దెబ్బతింటు న్నారు. పూత ఆలస్యంగా రావడంతో మామిడి వ్యాపారులు ఎవరు తోటలపై ఆసక్తి చూపడంలేదు. పూత సమయంలోనే వచ్చి రైతులతో మాట్లాడుకుని అడ్వాన్సులు ఇచ్చే నాగ్‌పూర్ వ్యాపారులు మామిడి తోటలవైపు కన్నెత్తి చూడడం లేదు. లోకల్ వ్యాపారులు ఎవరూ ముందుకు రావడం లేదు.

## మామిడి తోటలకు ప్రసిద్ధి..

మామిడి తోటలకు మంచిర్యాల జిల్లా ప్రసిద్ధి చెందింది. లక్షల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. ఇక్కడి మామిడి పండ్లకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండు ఉంది. ఏటా రాష్ట్రంలో మామిడి పండ్లతో కోట్ల వ్యాపారం జరుగుతున్నది. దేశ వ్యాప్తంగా ఎక్కువ డిమాండు ఉండే బంగినపల్లి వెరైటీ మామిడి పండ్ల తోటలు ఎక్కువగా ఉన్నాయి. ఎగుమతి, రవాణా, నాణ్యతకు అనుకూలమైన వెరైటీ ఇది. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రి కా, కువైట్, ఇరాన్, మస్కట్, చెక్ రిపబ్లిక్, నైజీరియా, మలే షియా, సింగపూర్ దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అన్ని రాష్ట్రాలకు మామిడి పండ్లు ఎగుమతి అవుతాయి. వేలాది మంది రైతులు ఢిల్లీ, ముంబై మార్కెట్లకు పంటను తీసుకుపోయి అమ్ముతారు. వ్యాపారులు కూడా రాష్ట్రంలోని రైతుల నుంచి కొనుగోలు చేసి ఢిల్లీ, ముంబై, నాగ్‌పూర్, కోల్‌కతా, చెన్నై, బెంగళూరుకు మామిడి పండ్లను ఎగుమతి చేస్తారు.

### సస్యరక్షణ చర్యలపై అవగాహన ఏదీ?

పెట్టుబడి ఖర్చులు భరించే స్థోమత ఉన్న రైతులు సొంతంగా మామిడి తోటలను నిర్వహిస్తారు. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న వారు తోటలు పూత రావడానికి ముందే లీజుకు ఇస్తుంటారు. ఈసారి పూత ఆలస్యం అవుతుండటంతో రైతులు, లీజుదారులు ఆందోళనకు గురవుతున్నారు. పెట్టుబడి ఖర్చులు వస్తాయో లేదోనని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఉద్యాన శాఖ అధికారులు అవగాహన కల్పించడం లేదు.

మరో వైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నా మార్కెటింగ్ సౌకర్యం లేక రైతులు నష్టపోతున్నారు. ఆరేండ్ల కింద బెల్లంపల్లిలో నిర్మాణం చేపట్టిన మ్యాంగో మార్కెట్‌ను మధ్యలోనే వదిలేయడంతో మామిడి కాయలను అమ్ముకునేందుకు నానాపాట్లు పడుతున్నారు. నాగ్‌పూర్ మార్కెట్‌పైనే ఆధారపడుతూ అక్కడ నిలువు దోపిడీకి గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు మ్యాంగో మార్కెట్‌ను ప్రారంభిస్తామని చెప్పడమే తప్ప ఆ దిశగా చేసిందేమీ లేదు.

### ఆరేండ్లు గడిచినా....

జిల్లాలోని మ్యాంగో మార్కెట్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలాకాలంగా ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని 2016లో అప్పటి మార్కెటింగ్ శాఖ మంత్రి హరీష్ రావు బెల్లంపల్లిలో మ్యాంగో మార్కెట్‌ను మంజూరు చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు అనుబంధంగా రూ.2.50 కోట్లతో మార్కెట్ పనులు ప్రారంభించారు. కానీ నిధుల కొరతతో తూతూ మంత్రంగా రెండు షెడ్లు నిర్మించి వదిలేశారు. మామిడి కాయలను నిల్వ ఉంచేందుకు అవసరమైన కోల్డ్ స్టోరేజీ నిర్మాణం గురించి మర్చిపోయారు. మార్కెట్‌లో రైతులకు, వ్యాపారులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. దీంతో గత ఆరేండ్లుగా మ్యాంగో మార్కెట్ పిచ్చిమొక్కలతో నిండిపోయి చిట్టడవిని తలపిస్తోంది. దీనికోసం వెచ్చించిన



కోట్ల రూపాయల నిధులు దుబారా అయ్యాయి.

### నాగ్‌పూర్‌లో దోపిడీ....

జిల్లాలో సుమారు 20 వేల ఎకరాల్లో మామిడి తోటలు ఉండగా, ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మరో 20వేల ఎకరాల్లో ఉన్నాయి. బెల్లంపల్లి, తాండూర్, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, జైపూర్, మందమర్రి, కాసిపేట మండలాలతో పాటు హాజీపూర్, లక్సెట్టిపేట ప్రాంతాల్లో నలభై యాభై ఏండ్ల నుంచి తోటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో మార్కెట్ లేకపోవడంతో రైతులు సుమారు 300 కిలోమీర్ల దూరంలో ఉన్న నాగ్‌పూర్‌కు తీసుకెళ్తున్నారు. అక్కడ కమీషన్ ఏజెంట్లు రకరకాల కారణాలు చెప్పి దోచుకుంటున్నారు. ట్రాన్స్‌పోర్టు చార్జీలు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వాతావరణ పరిస్థితుల వల్లనే..



వాతావరణంలో మార్పుల ప్రభావం వల్ల మామిడి చెట్లకు పూత రావడం ఆలస్యం అవుతోంది. రాత్రి ఉష్ణోగ్ర తలు 15 డిగ్రీల కన్నా తక్కువగా నమోదు అవుతుండడం వల్ల పూత రాకను నివారిస్తుంది. పూత రావ డం కోసం 13.0.45 రసాయనిక ఎరువు లీటరు నీటిలో 10 గ్రాములు కలిపి చెట్లపై పిచికారీ చేయాలి. ఏదైనా మైక్రో న్యూట్రిన్స్ను లీట రు నీటిలో 2 గ్రాములు చొప్పున, కాన్ఫిడార్ ఆఫ్ ఎంఎల్ లీటరు నీటిలో కలిపి వేర్వేరుగా పిచికారీ చేసుకోవాలి. చెట్ల అడుగు భాగంలో తేలిక పాటి నీటితడులు అందించడం వల్ల పూత రావడానికి అవకాశాలు ఉంటాయి.

*-కోట శివకృష్ణ, కేవీకే శాస్త్రవేత్త, బెల్లంపల్లి*

---

# విధుల్లో చేరిన డీఈవో ప్రణీత

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

అనారోగ్యంతో గతనెల 6 నుంచి సెలవులో ఉన్న ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత గురువారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ డీఈవోగా కార్యాలయ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి వ్యవహరించారు.

# 19న నాలుగో బర్డ్ వాక్

**జన్నారం, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

కవ్వాల్ టైగర్ జోన్లోని జన్నారం అటవీ డివిజన్లో ఈ నెల 19న బర్డ్ వాక్ నిర్వహించనున్నట్లు జన్నారం రేంజ్ అధికారి సుష్మారావు తెలిపారు. ఆసక్తి కలవారు పేర్లను తమ పేర్లను 18న రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, 19న ఉదయం బర్డ్ వాక్ ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు డీఆర్వోను 9441057771 నంబరులో సంప్రదించాలని సూచించారు. ఇప్పటి వరకు డివిజన్‌లో మూడు సార్లు బర్డ్ వాక్ నిర్వహించగా 50 మంది వరకు బర్డ్ వాచర్లు హాజరయ్యారని తెలిపారు.

# దేశీదారు బాటిళ్లు స్వాధీనం

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి వాడకు చెందిన దినేష్ దేశీదారు విక్రయిస్తుండగా గురువారం పట్టుకున్నట్లు టూటౌన్ ఎస్సై విష్ణుప్రకాష్ తెలిపారు. మహారాష్ట్రలోని కిన్వట్ నుంచి దేశీదారు తీసుకొచ్చి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అతని వద్ద నుంచి 140 దేశీదారు బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

# ఇరువర్గాల దాడిలో 16 మందిపై కేసు నమోదు

**ఇంద్రవెల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని హర్కపూర్ణాండలో ఇరువర్గాల మధ్య జరిగిన దాడిలో 16 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దుబ్బాక సునీల్ తెలిపారు. గ్రామానికి చెందిన ఆడే అవినాష్, ఆడే ప్రమీల భార్యభర్తలు. ఇద్దరి మధ్య కొంతకాలంగా గొడవ జరుగుతుండడంతో ఇటీవల ప్రమీల పుట్టింట్లో ఉంటోంది. ఈ నెల 15న అవినాష్ తన భార్యను తీసుకువచ్చేందుకు వెళ్లగా ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. మాటామాట పెరగడంతో ఒకరిపై ఒకరు కర్రలు, బండరాళ్లతో దాడికి పాల్పడ్డారు. గురువారం ప్రమీల ఫిర్యాదు మేరకు అవినాష్తో పాటు అంకూష్, సునీల్, నితేష్, రామ్లు, ఆడే రేణుకపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కౌంటర్ పిటిషన్గా అవినాష్ పిర్యాదు చేయగా ప్రమీలతో పాటు రాథోడ్ అయిలబాయి, జాదవ్ శ్రీకాంత్, రాథోడ్ రాందాస్, రాథోడ్ ప్రేమ్స్, జాదవ్ రమేశ్, జాదవ్ సంజు, జాదవ్ విద్యాసాగర్, జాదవ్ ప్రతాప్, రాథోడ్ శేశేరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## 'డయల్ యువర్ డీఎం'
# కార్యక్రమానికి స్పందన

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఆర్టీసీ ఆదిలాబాద్ డిపో పరిధిలో గురువారం నిర్వహించిన 'డయల్ యువర్ డీఎం'కు స్పందన లభించింది. డి పో మేనేజర్ కల్పన ప్రయాణికుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులు, సమస్యలు న మోదు చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ నుంచి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్-బెంగళూరు మధ్య బస్సు నడపాలని కోరారు. నిర్మల్ నుంచి భారత్నాయక్ మాట్లాడుతూ.. ఆది లాబాద్ - కరీంనగర్ బస్సును కడెం మీదుగా నడపాలని విజ్ఞప్తి చేశారు. బోథ్ నుంచి సురేశ్, ఆదిలాబాద్ నుంచి వినోద్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్-నాగపూర్ మధ్య 1, 6 గంటలకు బస్సు నడపాలని కోరారు. వీటిపై డీఎం సానుకూలంగా స్పందించారు.

## గుర్తు తెలియని పసికందు
# మృతదేహం లభ్యం

**సారంగాపూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని జామ్ గ్రామంలోని కోమటి చెరువులో మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఎస్సై శ్రీకాంత్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జామ్ గ్రామానికి చెందిన పలువురు కోమటి చెరువు సమీపంలో పశువులను మేపడానికి వెళ్లారు. ఈక్రమంలో వారికి గుర్తు తెలియని పసికందు మృతదేహం కన్పించింది. వెంటనే గ్రామస్తులు ఎస్సైకి సమాచారం అందించారు. పోలీసులు నెలలు నిండని పసికందు మ గశిశువుగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం బుధవారం జామ్ గ్రామంలో పసికందు మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగాలకు
# దరఖాస్తు ఆహ్వానం

**ఉట్నూర్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతా ప్ సింగ్ తెలిపారు. హిస్టరీ, ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు ధ్రువపత్రాలతో ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసు కోవాలని, 22న డేమో, ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 7075 999789, 9490452742 సంప్రదించాలన్నారు.

## 20న ప్రధానమంత్రి
# జాతీయ శిక్షణ మేళా

**ఆదిలాబాద్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ఐటీఐ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ప్రముఖ ప్రైవేట్ కంపెనీల్లో శిక్షణ, స్వయం ఉపాధి కల్పించేందుకు ఈ నెల 20న ఉట్నూర్ గిరిజన ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీసీ ఫుడ్ డివిజన్ (హైదరాబాద్), ఎల్డీ హోప్ (హైదరాబాద్), ఎల్అండ్ (పుణే) లాంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ పేరు ను గూగుల్ లింక్ ద్వారా ముందుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఐటీఐ పాస్ సర్టిఫికెట్, ఎస్సెస్సీ మెమో, ఆధార్కార్డ్, అప్రెంటీస్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ కాపీతో ఉట్నూర్లోని ఐటీఐ కళాశాలలో జరిగే మేళాకు హాజరుకావాలని సూచించారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వార్తలు

https: epaper.prabhathasamacharam.com

## భైంసాకు సురక్షితంగా చేరిన
# యాత్రికుల బృందం

- ఆ దేవుడే కాపాడిండు...!
- ప్రమాద ఘటన కళ్లముందే తిరుగుతోంది..
- భావోద్వేగానికి గురైన బృందావన్ యాత్రికులు
- వారిని చూసి కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు
- కంట తడిపెట్టించిన ఎల్లుబాయి రోదనలు..
- ఆత్మీయంగా పలకరించి ఓదార్చిన ఎమ్మెల్యే
- భోజన ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్
- బాధితులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని హామీ







**ముథోల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లో భైంసాకు చెందిన యాత్రికుల బస్సు అగ్నికి ఆహుతి కాగా, సిరెం దురుపతి అనే వృద్ధుడు సజీవ దహనం అయ్యారు. సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన యాత్రికులను భైంసాకు రప్పించడానికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి ఏర్పాటు చేయించారు. రెండు వాహనాల్లో యాత్రికులు గురువారం సాయంత్రం సురక్షితంగా భైంసాలోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని, యాత్రికులు కన్నీటి పర్యంతమయ్యారు. ఒకరిని కోల్పోయామని, తమకు పెద్ద ప్రమాదం తప్పిందని, బోరున తమ ఆవేదన ఎమ్మెల్యేకి విలిపించారు. సిరం దురుపతి భార్య ఎల్లవ్వ తన భర్తను కోల్పోయి కన్నీరు పెట్టడంతో ప్రతి ఒక్కరి హృదయం ద్రవించింది. అక్కడి ప్రభుత్వం తమకు అన్ని విధాలుగా ఆదుకుందని, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అక్కడి ప్రాంత ప్రజాప్రతినిధులు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు తమ వద్దకు వచ్చి భోజన ఏర్పాట్లతో పాటు, ఉండేందుకు వసతి కల్పించారన్నారు. యాత్రికుల, కుటుంబ సభ్యులు, బంధువులతో ఎమ్మెల్యే నివాసం జనసందోహంతో నిండిపోయింది. సిరం దురుపతి భార్య ఎల్లవ్వ తన భర్తను కోల్పోయి కన్నీరు పెట్టడంతో ప్రతి ఒక్కరినీ కట్టతడి పెట్టించింది. ఎమ్మెల్యే రామారావు పటేల్ అక్కున చేర్చుకొని ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఆమె ఓదార్చారు. యాత్రికుల కోసం భోజన ఏర్పాట్లు చేసి ఆయనే స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు యాత్రికులు కృతజ్ఞతలు తెలిపారు. అక్కడి ప్రభుత్వం తమకు అన్ని విధాలుగా ఆదుకుందని, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అక్కడి ప్రాంత ప్రజా ప్రతినిధులు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు, తమ వద్దకు వచ్చి భోజన ఏర్పాట్లతో పాటు, ఉండేందుకు వసతి కల్పించారని ఎమ్మెల్యేకు వివరించారు. దురుపతి అంత్యక్రియలు ముగియగానే తమకు వాహనాలు ఏర్పాటుచేసి ఆర్థిక సహాయం చేశారన్నారు. ప్రమాదం నుంచి గట్టెక్కామని, ఒకవేళ బస్సులో అందరూ ఉంటే తమ ప్రాణాలు పోయేవని కన్నీటి పర్యంతమయ్యారు.



### కన్నీటి పర్యంతమైన ఎల్లుబాయి
### కట్టె సల్లారకముందే ఆర్పేసిన..

'కట్టె సల్లారకుండానే ఆర్పిన.. దొర నీన్ను కళ్లారా చూసుకోలేకపోయిన. ఉపాసన కలిసేఉన్నాం. యాత్రకు పోయి నిన్ను విడిచి వచ్చిన.. నా దొర నిన్ను ఎక్కడ ఎత్కాల... నిన్ను యాడ చూసుకోవాలా.. నాకష్టం ఓలకు చెప్పుకోవాలా'.. అంటూ శిల్యం ఎల్లుబాయి రోదించిన తీరు అందరినీ కలిచివేసింది. తన దొర శీల్యం దుర్పతి బస్సులోనే కాలిపోయాడని అందరూ ఉన్న ఒక్కదాన్నే అంత్యక్రియలు నిర్వహించానని చెప్పిన తీరు కలచివేసింది. కాశీ యాత్రలో తమ కుటుంబానికి దేవుడు అన్యాయం చేశాడని విలపించింది. బాధిత కు టుంబీకుల బంధువులు, పల్సి గ్రామస్తులు ఆమెను ఓదార్చారు. ఎమ్మెల్యే రామారావు అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి

### జంగుబాయ్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన వెడ్మ బొజ్జు పటేల్





**కెరమెరి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

పుష్య మాసం సందర్భంగా ఆదివాసీల ఆరాధ్య దైవం పరంధోలి జంగు భాయ్ పుణ్యక్షేత్రాన్ని సందర్శించి జంగు భాయ్ దేవతకు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆదివాసీల సంప్రదాయాలు చాలా గొప్పవని పూర్వీకులు మనకు ఇచ్చిన మూలాలను మర్వకుండ మనం పాటిస్తూ మన భవిష్యత్ తరాలకు అందించడం అందరి బాధ్యత అని అన్నారు. తదనంతరం ఆలయ కమిటీ పెద్దలు సభ్యులతో కలిసి పుణ్యక్షేత్ర అభివృద్ధి కోసం చర్చించారు కావాల్సిన అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆదివాసీ నాయకులు, జైనుర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ విశ్వనాథ్, ఇంద్రవెల్లి మార్కెట్ వైస్ చైర్మెన్ మారుతి పాల్గొన్నారు.



## సంప్రదాయాలను మరువొద్దు



**ఇచ్చోడ, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ యువత సంస్కృతి, సంప్రదా యాలను మరిచిపోవద్దని మాజీ ఎంపీ సోయం బాపూరావు సూచించారు. గురువారం నారాయన్పూర్లో నిర్వహించిన గోండి -ధర్మ సభలో పాల్గొని మా ట్లాడారు. ఏటా పవిత్ర పుష్య మాసంలో ప్రతి ఒక్క రూ 'జై జంగో.. జై లింగో' దీక్షలు స్వీకరించాలన్నారు. పట్టుదలతో చదువుకుని కుటుంబాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని, మూఢ నమ్మకాలను వీడాలని, ఆరోగ్య సమస్యలుంటే ఆస్పత్రులకే వెళ్లాల ని సూచించారు. దీక్ష గురువు భగవంత్ మహరాజ్ మాట్లాడుతూ.. ఆదివాసీ యువత మద్యం, మాంసాహారాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఆదివాసీ పెద్దలు కుంర కోటేశ్వర్, జలై జాకు, కొడప నగేశ్, గ్రామాల పటేల్లు, సార్మెడిలు, జంగో లింగో దీక్షాపరులు పాల్గొన్నారు.

## నేడు నాగోబా జాతర నిర్వహణపై వేలం

**ఇంద్రవెల్లి, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

పుష్యమాస అమావాస్యను పురస్కరించుకుని ఈ నెల 28న మెస్రం వంశీయుల మహా పూజతో ప్రారంభం కానున్న నాగోబా జాతర నిర్వహణపై నేడు ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు దేవదాయ శాఖ ఈవో రాజమౌళి తెలిపారు. తైబజార్, వాహనాల పార్కింగ్, విద్యుత్ కనెక్షన్, ప్యాలాలు, పుట్నాలు అమ్ముకోవడానికి, కొబ్బరి ముక్కలు పోగుచేసుకునేందుకు ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌తో పాటు రెవెన్యూ, దేవదాయ శాఖ అధికారులు, మెస్రం వంశీయుల సమక్షంలో వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యాపారులు ముందస్తుగా రూ.50వేలు, ఇతర పనుల నిర్వహణకు రూ.20వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు.

## పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

**నిర్మల్, జనవరి 16 (ప్రభాత సమాచారం)**

మోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, ఇచ్చిన మాటకు కట్టుబడే ప్రభుత్వమని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులలో కలిసి సంబురాలు చేసుకున్నారు. పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, రైతులు ఈ బోర్డును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోర్డు ఏర్పాటులో రైతుల కృషితో పాటు ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు వీరేశ్, విలాస్, పోతన్న, వొడిసెల అర్జున్, అర్జున్, సాహెబ్ రావ్, శ్రవణ్, రాజేశ్వర్ రెడ్డి, చంద్రకాంత్, తిరుమల చారి, దినేష్, విజయ్, కార్తీక్, సుంకరి సాయి, కొండాజీ శ్రావణ్, ఎల్లయ్య, లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.

